


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ వెంకటరాణి

## బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5: మున్సిపాలిటీలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించాలని చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు అన్నారు. గురువారం చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. అధికారులు ఎజెండాను ప్రవేశపెట్టగా అంశాలపై చర్చించి కౌన్సిల్ ఆమోదించింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రానున్న బతుకమ్మ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ మేనేజర్ స్వామి పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ సర్కారే..

- ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే గుడిసెలు లేని మంథనిని చేస్తాం
- ఇంటింటికీ పథకాలు చేరవేస్తా, ట్రస్టు ద్వారా మరింత సేవ చేస్తా
- కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్
- ఇందిరమ్మ ఇండ్ల పేరిట భారీ అవినీతి చేసింది
- జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్




ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 5: 'ఎవరెన్ని చెప్పినా వచ్చేది బీఆర్ఎస్ సర్కారె. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం. వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని నియోజకవర్గంలో గుడిసెలు లేకుండా చేస్తా. సీఎం కేసీఆర్ సహకారంతో ఇండ్లులేని వారందరికీ గృహలక్ష్మి పథకం కింద నిర్మిస్తా' అని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణంలోని కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ముగింపు సమావేశంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని, దానికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే నిదర్శమన్నారు. మంథని నుంచి మనమే అసెంబ్లీలో అడుగుపెట్టేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. మంథని నియోజకవర్గాన్ని ఒకే కుటుంబం 40 ఏండ్లు పాలించి ఏం చేయలేదని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా దిగమింగారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేసిన అవినీతి దేశంలోనే పెద్ద స్కాంగా నిలించిందన్నారు. ఇనాటి వరకు పేద ప్రజలు గుడిసెల్లోనే నివసిస్తున్నారన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించానన్నారు. ఈ తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నానని, పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అయితే రాజకీయంగా తనను అణగదొక్కడానికి ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నో కుట్రలు చేస్తున్నారని, తనపై అసత్య ప్రచారం చేయించేందుకు రూ.2కోట్లతో సోషల్ మీడియా టీంను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇలా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసున్నవారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 'వచ్చే రెండు నెలలు నా కోసం కార్యకర్తలు పనిచేస్తే, నేను మీ కోసం, ప్రజల కోసం ఐదేండ్లు పని చేస్తానని స్పష్టం చేశారు. ఇక్కడ మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

### ఏసీల్లో ఉండేటోళ్లా.. కష్టాలు తీర్చేటోళ్లా..

మన ఓటుతో గెలిచి నిత్యం హైదరాబాద్‌లోని ఏసీల్లో ఉండే నాయకుడు కావాలా..? లేక మన కష్టసుఖాల్లో నిత్యం అండగా ఉండే మధు అన్న కావాలో.. మంథని ప్రాంత ప్రజలు తేల్చుకోవాలి. 40 ఏండ్లు ఈ ప్రాంతాన్ని పాలించి, మంథని అంటేనే వెనుకబడ్డ ప్రాంతంగా ముద్రపడేసిన నాయకుడు కావాలో..? తొమ్మిదేండ్లలోనే అభివృద్ధి పథంలో నడిపించిన నేత కావాలో.. నిర్ణయం తీసుకోవాలి. వచ్చే ఎన్నికల్లో మంథని నుంచి పుట్ట మధన్న అసెంబ్లీలో అడుగు పెడితే ఇక్కడ అభివృద్ధి పరుగులు పెడుతుంది. పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

*– జక్కు శ్రీ హర్షిణి, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్*

## ప్రేమికుడి ఇంటి ఎదుట బైఠాయించిన యువతి

మంగపేట అక్టోంబర్ 5 : ప్రేమించి మోసం చేశాడని ఆరోపిస్తూ యువకుడి ఇంటి ఎదుట ప్రేమికురాలు బైఠాయించింది. ఈ సంఘటన మండలంలోని కోమటిపల్లిలో గురువారం సాయంత్రం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. కోమటిపల్లికి చెందిన కారుపోతుల రవి వర్మ ఐదేళ్ల క్రితం తాను ఇంటర్ చదువుతుండగా వెంటబడ్డాడని, ఆ తరువాత ఇద్దరం ఒకరినొకరం ఇష్టపడి ప్రేమించుకున్నామని తెలిపింది. మూడేళ్ల క్రితం వరంగల్‌లోని ఓ రామాలయంలో పెళ్లి కూడా చేసుకున్నామని చెప్పింది. అయితే తనను బహిరంగంగా పెళ్లి చేసుకోవాలని రవివర్మను కోరగా కొంతకాలంగా దాటవేసే ప్రయత్నం చేయడమే గాక, ఇటీవల మరో యువతిని పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని వాపోయింది. ఈ విషయం తెలిసి తాను రవివర్మ ఇంటి ముందు బైఠాయించినట్లు తెలిపింది. నాలుగు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు పేర్కొంది. తనకు చావైనా బతుకైనా రవివర్మతోనేనని తగిన న్యాయం చేయాలని కోరింది.

## అంగన్‌వాడీ టీచర్ ఆత్మహత్య



సంధ్యారాణి (ఫైల్)

రేగొండ, అక్టోబర్ 5 : గోరికొత్త పల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన అంగాన్‌వాడీ టీచర్ గంప సంధ్యారాణి (50) ఆత్మహత్య చేసుకున్నట్లు రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. సంధ్యారాణి కొన్నేండ్లుగా అనారోగ్యంతో ఎన్ని దవాఖానలు తిరిగి నా వ్యాధి నయం కాలేదు. దీంతో మనస్తాపానికి గురై బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు కుమార్తెలున్నారు. భర్త సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వెంకటాపురంలో చోరీ

వెంకటాపురం (నూగూరు) అక్టోబర్ 05 : మండలకేంద్రంలోని బుధవారం రాత్రి రెండు ఇండ్లలో చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. జక్కులవారి వీధికి చెందిన సుధాకర్ ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న సుమారు మూడు తులాల నగలు, ఏడు తులాల వెండి వస్తువులు, రూ.20 వేల నగదు ఎత్తుకెళ్లారు. జగదాంబ సెంటర్‌లో చిట్టెం వాసు కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా దొంగలు పక్క పోర్షన్‌కు ఉన్న కిటికీ ఊసలను వంచి ఇంట్లోకి ప్రవేశించి సుమారు తులంనర నగలు, రూ.12 వేల నగదు దోచుకెళ్లారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై అశోక్ క్లూస్ టీంతో వెళ్లి పరిశీలించారు.

## జ్వరంతో మహిళ మృతి



నారాయణమ్మ (ఫైల్)

మంగపేట, అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని గంపోనిగూడేనికి చెందిన ఇప్పాల నారాయణమ్మ(65) గురువారం జ్వరంతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నారాయణమ్మకు మూడు రోజుల క్రితం జ్వరం రాగా ఏటూరు నాగారంలోని ఓ దవాఖానలో వైద్యం చేయించారు. ఇంటికి తీసుకొచ్చాక మళ్లీ జ్వరం రావడంతో మళ్లీ ఏటూరునాగారంలో వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలికి కూతురు, ఇద్దరు కుమారులున్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, the undersigned **MOHAMMAD SHAMSHAD** (New Name), previously called **SHAMSHAD BANU** (Old Name), R/o. H.No. 16-11-449/4/A, Chintal, Near Rajadhani Functional Hall, Warangal City & Dist. -506002, T.S, India, and solemnly declar.
NTW-13447

**CHANGE OF NAME**

★I. the undersigned **VENISHETTY MANJULA** (New Name), previously called **R MANJULA DEVI** (Old Name), R/o. H.No.4-5-30, Kumarpally Market, Hanamkonda, Hanmakonda Dist.- 506001, T.S, India, and solemnly declare.
NTW-13446

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**SHUTTERS FOR RENT**

★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు–20, వెడల్పు–24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

**VAAGDEVI**
**INSTITUTE OF MANAGEMENT SCIENCES**
Approved by AICTE, New Delhi and Affiliated to KU, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal),Warangal-506 005, Telangana State

**ADMISSION NOTIFICATION FOR MBA B-CATEGORY SEATS**

Candidates seeking admission in to **MBA** course under B-Category seats for the **academic year 2023-24** should apply in the prescribed application form available in the college website or college office on all working days. Last date for submission of application is **05:00pm on 09.10.2023**. Admissions will be made as per the guidelines issued by the Secretary, TSCHE.

Date:06.10.2023 Sd/- Director

CET Code: VGIM 8886536969, 8297376969